www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 28, డిసెంబర్ 2024 పేజీలు: 04

## 108లో మహిళ ప్రసవం

- తల్లి బిడ్డ క్షేమం

3లో




# దేశం గొప్ప నాయకుడిని కోల్పోయింది

- మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు..
- మన్మోహన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు
- డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-డిసెంబర్ 27:

ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతోతో భారత దేశంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్రత దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలో రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు.

4వ పేజీలో..






## కడెం హరీష్ మృతదేహంపై పూలమాల వేసి

# నివాళ్లర్పించిన ఎర్రబెల్లి

మెయిన్ 3వ పేజీలో..







## దివ్యాంగుల మహిళా జిల్లా అధ్యక్షురాలిగా శివరాత్రి సుగుణమ్మ

వివరాలు 03లో..

# పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు

● రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న సర్పంచ్‌లు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 27:

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లంతా మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపు ఘాట్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడ్డ సర్పంచ్‌ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడంతో.. ఆర్థిక ఇబ్బందులు కొంతమంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కొందరి సర్పంచ్‌ల కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం తీసుకొచ్చిన దబ్బులకు వడ్డీలు కట్టలేక వేధింపులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇక మాజీ సర్పంచ్‌లను మభ్యపెట్టకుండా.. వీలైనంత త్వరగా పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య, గణేష్, నవీన్ కుమార్, పల్లె వెంకటేశం, సంఘం రాష్ట్ర నాయకులు ప్రణీత్ చంద్, బాషబోయిన ఉప్పలయ్య, లాగ్గాని రమేష్, పూర్ణ చందర్ గౌడ్ రాష్ట్ర కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు కుటుంబాలకు ఎస్పీ పరామర్శ

ములుగు, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 27:

అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేతలు బడే చొక్కారావు, కొయ్యాడ సాంబయ్య ఇళ్లను జిల్లా ఎస్పీ శబరీష్ శుక్రవారం సందర్శించారు. తాడ్వాయి మండలం కాల్వపల్లిలో బడే చొక్కారావు ఇంటికి వెళ్లి.. తల్లి బతుకమ్మకు నిత్యావసరాలు అందించారు. గోవిందరావుపేట మండలం మొద్దులగూడెంలో సాంబయ్య ఇంటికి కూడా వెళ్లారు ఎస్పీ. సాంబయ్య భార్య సుజాతకు నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ.. బడే చొక్కారావు, కొయ్యాడ సాంబయ్య అడవి వీడి జనంలోకి రావాలని ఎస్పీ శబరీష్ పేర్కొన్నారు. చొక్కారావు, సాంబయ్యపై ఉన్న రివార్డులతో పాటు ఇండ్ల మంజూరుకు ములుగు ఎస్పీ హామీ ఇచ్చారు.




## నిమ్స్‌లో ఓపీ సేవలు బంద్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 27:

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి దేశమంతా నివాళులర్పిస్తోంది. హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రి కూడా మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించింది. అయితే మాజీ ప్రధాని మృతికి నివాళిగా శుక్రవారం ఓపీ(ఔట్ పేషెంట్) సేవలను నిలిపివేస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ బీరప్ప ప్రకటించారు. కేవలం ఎమర్జెన్సీ, క్యాజువలిటీ సర్వీసులు మాత్రమే పని చేస్తాయని పేర్కొన్నారు. ఓపీ సాధారణ సేవలు డిసెంబర్ 28 నుంచి అందుబాటులోకి వస్తాయని డాక్టర్ బీరప్ప స్పష్టం చేశారు. ఓపీ సేవలను ఆకస్మికంగా నిలిపివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తాము ఎక్కడ చూయించుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఓపీ సేవలు బంద్ చేస్తున్నట్లు ఎలాంటి ప్రకటన చేయకపోవడం, ఇక్కడికి వచ్చాక సేవలు నిలిపివేసినట్లు తెలియడంతో రోగులు, వారి అటెండర్లు నిమ్స్ డాక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మన్మోహన్‌తో విడదీయరాని బంధం

### – ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న నేతలు

వరంగల్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 27:

ఓరుగల్లుతో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు అనుబంధం ఉంది. వరంగల్ ఆర్‌ఈసీలో 1992లో జరిగిన కాకతీయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి నాడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి హోదాలో డాక్టర్ మన్మోహన్‌సింగ్ హాజరయ్యారు. కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ జయశంకర్ సారథ్యంలో జరిగిన వేడుకల్లో ఆయన చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ఆయన మామునూరుకు రాగా అక్కడి నుంచి ఆర్‌ఈసీకి చేరుకున్నారు. నాడు రాష్ట్ర మంత్రులుగా పొన్నాల లక్ష్మయ్య, మాదాడి నర్సింహారెడ్డి, జగన్నాయక్, పీవీ రంగారావు, వరంగల్, హనుమకొండ పార్లమెంటు సభ్యులుగా ఆర్.సురేందర్‌రెడ్డి, కమాలుద్దీన్ అహ్మద్, కేయూ పాలక మండలి సభ్యుడిగా డాక్టర్ బండా ప్రకాశ్ బృందం మన్మోహన్‌సింగ్‌తో వేడుకలలో పాల్గొన్నారు. ఈ వేదికపైనే ప్రపంచ ధ్వని అనుకరణ కళాకారుడు నేరెళ్ల వేణుమాధవ్, ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు గౌరవ డాక్టరేట్ అందించారు. తొలిసారిగా ఎంపీగా గెలిచిన తర్వాత తనకు కేంద్రసహాయ మంత్రి రావడంలో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ పాత్ర ఎంతో ఉందని ఎంపి పోరిక బలరామ్ అన్నారు. గిరిజన సామాజిక వర్గం నుంచి ఎన్నికైన తనను మన్మోహన్‌సింగ్ ఎంతో ప్రోత్సహించేవారు. విద్య, వైద్యంతో పాటు పేదలకు ఉపయోగపడే ఏ పని కావాలన్నా తనను అడుగు ఇస్తానంటూ వెన్నుతట్టి ప్రోత్సహించిన ఆయన మృతి చెందారనే విషయం తెలిసి తండ్రిని కోల్పోయినంత బాధగా ఉంది. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయన సహకారంతోనే తాడ్వాయి-పస్రా అటవీ రహదారి విస్తరణతోపాటు పలు అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేసుకున్నారు. భారత మాజీప్రధాని మన్మోహన్‌సింగ్‌తో తనకు విడదీయరాని అనుబంధం ఉందని రాష్ట్ర మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సంతాపాన్ని ప్రకటించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, దేశ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ పనిచేసిన సమయంలో తాను అనేకసార్లు కలిసినట్లు గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి ఏపీలో తాను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిగా బాబ్లీ ప్రాజెక్టు, నాగార్జునసాగర్ అంశంలో మన్మోహన్‌సింగ్‌ను కలిసి మాట్లాడానని చెప్పారు. మన్మోహన్‌సింగ్ మరణం తీరని లోటని పేర్కొన్నారు.

## నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

### – బీసీల జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 27:

సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలీకుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనిచ్చేది లేదని స్పష్టం చేశారు. మండల కేంద్రాలు, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని చెప్పారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తామన్నారు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందని విమర్శించారు.

## మన్మోహన్‌సింగ్ హయాంలోనే తెలంగాణ ఏర్పాటు

### – రాష్ట్ర సాధనలో మన్మోహన్ సానుకూల అడుగులు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 27:

మంచి మనసున్న నాయకుడుగా పేరున్న మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా అదే విధానాన్ని పాటించారు. ఎప్పటి నుంచో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణలో జరుగుతున్న బలిదానాలు, ఉద్యమాలను చూసిన ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సానుకూలంగా వ్యవహరించారు. జరిగిన ఆరవై ఏండ్ల సుదీర్ఘ పోరాటానికి మన్మోహనుడి ప్రభుత్వంలోనే ముగింపు లభించింది. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలోనే నెరవేరింది. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ డిసెంబర్ 9 ప్రకటన వెలువడింది. 1971లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని మాటతప్పిన కాంగ్రెస్ తప్పును 2014లో సరిదిద్ది, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిన ఘనత ఆయనకు దక్కుతుంది. తన ప్రభుత్వానికి పూర్తిస్థాయి మెజార్టీ లేకున్నా అత్యంత వ్యూహాత్మకంగా తెలంగాణ బిల్లును ఉభయసభల్లో గట్టెక్కించారు. తెలంగాణ ఏర్పాటును కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆంధ్ర నేతలు, ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఏపీ నేతలు రాజీనామా చేస్తామని బెదిరించారు. అయినప్పటికీ మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. పార్లమెంటులో రచ్చజరిగినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ చేయించేందుకు మన్మోహన్ సింగ్ కీలక భూమిక పోషించారన్నారు అప్పటి కేంద్రహోంమంత్రి షిండే అన్నారు. ఇక అధికారం కోల్పోయాక కూడా విభజన సమస్యల పరిష్కారానికి మన్మోహన్ డిమాండ్ చేశారు. విభజన హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు. ఇక, దశాబ్దాల పాటు తెలంగాణపై కొనసాగిన అణచివేత, ఆర్థిక దోపిడీ, సామాజిక, సాంస్కృతిక వివక్ష తెలిసిన అతికొద్ది మంది జాతీయ నాయకుల్లో మన్మోహన్ సింగ్ ముందు వరుసలో ఉంటారు. తెలంగాణ ఆకాంక్షలను, రాష్ట్రం ఆవిర్భవించకపోతే జరిగే అనర్థాలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పూసగుచ్చినట్టు వివరిస్తే అర్థం చేసుకున్న మనసున్న పాలకుడు మన్మోహన్ సింగ్.

**త్రిమూర్తుల కూర్పు.. డిసెంబర్ 9 ప్రకటన**

తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న చేసిన ప్రకటనను త్రిమూర్తుల కూర్పుగా చెప్పుంటారు. ప్రకటన చేసింది నాటి హోంమంత్రి చిదంబరమే అయినా.. కేసీఆర్‌కు, మన్మోహన్ సింగ్‌కు మధ్య వారధిగా జయశంకర్ సార్ ఉన్నారు.

## రైలు పట్టాల మీద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

వరంగల్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 27:

వరంగల్ కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. దర్గా రైల్వే గేటు వద్ద 40 ఏండ్ల వ్యక్తి డెడ్ బాడీ లభ్యమైనట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. అయితే శుక్రవారం ఉదయం ఈ మార్గం గుండా వెళ్తున్న గూడ్స్ రైలుకు ఎదురుగా వెళ్లి.. ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుడు బ్లూ కలర్ ప్యాంట్, తెలుపు రంగు షర్ట్ ధరించాడని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# కేంద్రమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలి : ఎడ్ల పరమేశ్వర్

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ నిండు పెద్దల రాజ్యసభలో అవమాన పరిచినందున వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలి. ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, జై భీమ్ షెడ్యూల్ కులాల సంఘం అధ్యక్షుడు ఎడ్ల పరమేశ్వర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవం ఉన్నా జాతికి క్షమాపణ చెప్పాలని అన్నారు. అమిత్ షా క్షమాపణ చెప్పకపోతే బిజెపి పార్టీ నేతలు తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని, అదేవిధంగా అమిత్ షా మాటలు చూస్తుంటే వారికి వారి పార్టీ నాయకులకు రాజ్యాంగం పట్ల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల ఏలాంటి గౌరవం లేదని స్పష్టంగా తెలుస్తుందన్నారు. మనువాద పార్టీ నాయకులకు రాజ్యాధికారం అప్పగిస్తే బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందని మరోసారి బట్టబయలు అయిందని అన్నారు. అందుకే బి ఆర్ ఎస్ పార్టీ రాబోయే కాలంలో అధికారం తీసుకురావాలని తెలిపారు. భారతదేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు..



# దివ్యాంగుల మహిళా జిల్లా అధ్యక్షురాలిగా శివరాత్రి సుగుణమ్మ



**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ప్రతినిధి సైదులు డిసెంబర్ 27**

దివ్యాంగుల సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా మండలానికి చెందిన శివరాత్రి సుగుణమ్మను నియమించారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి స్వరూప, దివ్యాంగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రావుల వెంకటరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈమె ఇప్పటివరకు దివ్యాంగుల సంఘం పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షురాలుగా పనిచేశారు. దివ్యాంగుల సమస్యలపై జరిగిన అనేక పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ.... దివ్యాంగ మహిళల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలని, దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల బంధు పథకం ప్రకటించి రూ.10 లక్షల సాయం అందించాలని కోరారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భారత మాజీ ప్రధాని, డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి,అకాల

# మరణం,పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

- గొప్ప మానవతాది మన్మోహన్ సింగ్,అకాల మరణం దేశానికి తీరని లోటు
- ప్రధానిగా దేశానికే అందించిన సేవలు చిరస్మరణీయం

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి**



రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ఆర్థిక ప్రణాళికల రూపకర్త,గొప్ప మానవతావాది, ఆర్థికవేత్త,భారత మాజీ ప్రధాని, డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి,అకాల మరణం,పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి చిత్రపటానికి,పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించి,మృతికి సంతాపం తెలిపారు.మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లా డుతూ మన్మోహన్ సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటు అని,ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు, ఆయన అలుపెరుగని కృషి చేస్తార న్నారు, పదేళ్లపాటు ప్రధానిగా సేవలం దించిన, అత్యంత విశిష్టత కలిగిన వ్యక్తుల్లో మన్మోహన్ సింగ్ గారు ఒకరని,ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం, అని,అధికారి స్థాయి నుండి ప్రధానిగా ఎదిగిన ఆయన జీవితం గొప్ప పటనీయ గ్రంథము అని అన్నారు ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్ మరియు అనుబంధ సంఘాల నాయకులు,మండల ముఖ్య నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన్న ప్రతాప్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద కంటోన్మెంట్ డిసెంబర్ 27:**

సమర్థవంతమైన నాయకుడు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్ అన్నారు. మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందడంతో బోయిన్ పల్లి అంబేద్కర్ చౌరస్తాలోని వద్ద పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి, జంపన్న ప్రతాప్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ... ప్రముఖ వ్యాపారవేత, ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలు అందించాలని, మన్మోహన్ సింగ్ తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణాలు దేశ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించాయని తెలిపారు. 10 సంవత్సరాలు ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లారని, రాజకీయాల్లో అగ్రగాన్యుడిగా ముద్ర వేసుకున్న నాయకుడు మన్మోహన్ సింగ్ మృతి, దేశానికి తీరని



లోటు అని ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ తరఫున సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి అమరేందర్ రెడ్డి, ప్రభుగుప్తా, బల్వంత్ రెడ్డి, ముప్పిడి మధుకర్, అరుణ్ యాదవ్, హరికృష్ణ, సదానంద్, మారుతి గౌడ్, జాజుల క్రాంతి, రాజు, మధు తదితరులు పాల్గొని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

## దేశం గర్వించదగ్గ వ్యక్తి..

# మన్మోహన్ సింగ్



- నాచారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.. శ్రీకాంత్ గౌడ్
- భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు..
- నాచారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి.. మహేష్ యాదవ్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం**

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి.. మన రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన మహానుభావుడు మన్మోహన్ సింగ్. విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని అన్నారు. దేశం గర్వించదగ్గ వ్యక్తి మన్మోహన్ సింగ్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# 108 అంబులెన్సులో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

**కేసముద్రం(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు) డిసెంబర్ 27**




మండలం కల్వల గ్రామ శివారు వనాల కుంట తండ కు చెందిన ధరవత్ కవిత కు పురిటి నొప్పులు అధికం అవడంతో 108కి సమాచారం ఇవ్వగ సమీపంలో ఉన్న కేసముద్రం అంబులెన్సు వేరొక అత్యవసర కేసు లో ఉన్నందున తొర్రూర్ 108 అంబులెన్సు కి సమాచారం ఇవ్వగ హుటా హుటిగా భాదితురాలు దగ్గరికి చేరుకొని మహబూబాబాద్ ప్రాంతీయ ధవాఖానకు తరలించే క్రమంలో మార్గ మధ్యలో నొప్పులు అధికం అవడం తో వెహికల్ పక్కకు ఆపి డెలివరీ చేయడం జరిగింది, 108 సిబ్బంది ఈఎంటీ రఘు చుక్కల, పైలట్ గంజి నవీన్ ల పట్ల కవిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియచేసారు...

# రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 27



సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సరికొత్త రెవిన్యూజిస్ట్ విధానానికి వ్యతిరేకంగా ఈనెల 28న పార్టీ కార్యకర్తలు జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట సాయన్న పిలుపునిచ్చారు శుక్రవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సంబంధిత సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పోస్టర్ను ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ రెవిన్యూజిస్ట్ వ్యతిరేకంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అనేక సంవత్సరాలు అంతర్గతంగా పోరాడుతూ వస్తున్నారు ఇదే క్రమంలో విప్లవకారులు నటిస్తూ లోపల రెవెన్యూజిస్ట్ భావాలను ప్రదర్శిస్తున్నారని అన్నారు ఇలాంటి విప్లవకారులను ప్రజలు తిరస్కరిస్తారని వారి పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని వారి కుటిల రాజకీయాలను ప్రజలు ఎండగట్టాలని కోరారు గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలుతో వేలాది ఎకరాలు పంచిన చరిత్ర ఉంది ఇదేవిధంగా కార్మికులు కర్షకులు ప్రజల పక్షాన పోరాడిన ఘనత విప్లవ పార్టీది సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ప్రతిఘటన పోరాటాలను కొనసాగించాలని మును ముందుకు తీసుకెళ్లాలని ప్రజలు ప్రజా సామికవాదులు మేధావులు ఆలోచించి నయా రెవిన్యూజిస్ట భావాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు జాటోత్ బిక్షపతి మరియు తొర్రూర్ మండల నాయకులు లింగాల లింగాచారి వల్లపు సాయిలు వెంకన్న మల్లయ్య శ్రీను దసురు రాములు తదితరులు పాల్గొన్నారు

## రమేష్ బాబు పార్టీ కోసం కృషిచేసిన
# సేవలు చిరస్మరణీయం

- పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బండి రమేష్ రమేష్ బాబు కుటుంబానికి సంతాపం తెలిపారు.

ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ డిసెంబర్ 27:

గత 20 సంవత్సరాలుగా కూకట్ పల్లి నియోజకవర్గం ఫతే నగర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడిగా అంకిత భావంతో పనిచేసిన, రమేష్ బాబు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్ చార్జ్ బండి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న, లేకపోయినా రమేష్ బాబు పార్టీ కార్యక్రమాలను విజయ వంతం చేయడంలో ఎంతో కృషి చేసే వారిని పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రమేష్ బాబు సేవలను కొనియాడుతూ, రమేష్ బాబు ఆత్మకు శాంతి కలగాలని లెటర్ లో పేర్కొన్నట్లు బండి రమేష్ తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ పంపించిన లెటర్ను బాలనగర్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ చేతుల మీదుగా రమేష్ బాబు కుమారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుక్కల రమేష్, క్రాంతి కుమార్, కుమార స్వామి, రాజు, కిరణ్, సురేష్ తివారి, వి. నర్సింగ్‌రావు, కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# దేశం గొప్ప నాయకుడిని కోల్పోయింది

- డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు .
- డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు
- డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 27



ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో తో భారత దేశంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్రత దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలో రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనీ లోటు మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదు. నిజాయితీ, మంచితనం, సమర్ధవంతంగా పని చేయడం లాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలి ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల చైర్మన్‌లు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు యువకులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో కార్మికులు నిరసన వ్యక్తం

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 27

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో శుక్రవారం గ్రామ పంచాయితీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారిం చాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మల్లేష్ హాజరై మాట్లాడుతూ.. ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయితీ కార్మికుల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వంలో కార్మికుల న్యాయమైన డిమాండ్ ల పరిష్కారం కావాలని 34 రోజులు సమ్మె చేసిన ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామా పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఇంత వరకు పెండింగ్ లో ఉన్న బకాయిల జీతాలు చెల్లించ లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల జీతాలు రాక గ్రామ పంచాయితీ కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే పెండింగ్ లో ఉన్న బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పీఎఫ్ ,ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మి కుల యూనియన్ అచ్చంపేట మండల అధ్యక్షులు జి వేమయ్య, బల్మూరు మండలం అధ్యక్షులు నిరంజన్ వైస్ ప్రెసిడెంట్ కొండయ్య కార్మికులు వెంకట్ రాములు సత్యనారాయణ స్కైలాబ్, బాలస్వామి పద్మ అంకమ్మ, యశోద, ఈశ్వరయ్య,రాంబాబు, మహేష్, పాల్గొన్నారు



## మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 27

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దు సురేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సురేష్ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ దేశం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యల నుంచి గట్టెక్కించిన ఘనత తనకే దక్కిందన్నారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తు చేశారు. వివాదాలకు తావివ్వకుండా పదేళ్లపాటు దేశ ప్రధానిగా సుస్థిర పాలన అందించాలని పేర్కొన్నారు. సోనియా గాంధీని ఒప్పించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎంతో కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు అనపురం శ్రీనువాస్ గౌడ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ జాను ,గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య అంజయ్య, బానోత్ వెంకన్న,అంజయ్య,మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. .